క్లుప్తంగా

ఎన్‌ఎస్‌యూఐ అసెంబ్లీ కమిటీ ఏర్పాటు

స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్‌ఎస్‌యూఐ కమిటీలో పలువురికి చోటు దక్కింది. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ నియామకం పత్రం జారీ చేశారు. అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా హరీష్ యాదవ్, షెహబాజ్ ఖురేషి, ప్రధాన కార్యదర్శులుగా సందీప్ యాదవ్, మహ్మద్ కబీర్, కేశవులు, కార్యదర్శులుగా సోహైల్, షోయబ్, సాయి, దినేష్‌కుమార్, అనిల్‌రెడ్డిని నియమించారు. కమిటీలో పదవులు పొందిన వారిని జిల్లా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ అభినందించారు. నియోజకవర్గంలో ఎన్‌ఎస్‌యూఐ విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

నేడు జిల్లా స్థాయి భజన పోటీలు

నవాబుపేట: మండల పరిధిలోని ఆదిబసవేశ్వర దేవాలయ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.6 వేలతో పాటు పలు బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

గండేడ్: బీజేపీ మండల అధ్యక్షుడిగా విజయ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి నియామక పత్రం సోమవారం అందించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈదమ్మ జాతర



భూత్పూర్: మండలంలోని మద్దిగట్లలో సోమవారం ఈదమ్మ జాతర భక్తి శ్రద్ధలతో ఏటా హోలీ పండుగ రోజున ప్రారంభమయ్యే ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతున్నాయి. ఉత్సవాలల్లో మొదటి రోజున శకటోత్సవం నిర్వహించారు.

పూర్వవిద్యార్థికి ఆర్థికసాయం



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రానికి చెందిన వారాల రామస్వామి భార్య తిరుపతమ్మ కొన్నాళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. రామస్వామి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పదో తరగతి 1993–94కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.48వేలను పోగు చేశారు. సోమవారం కుటుంబాన్ని పరామర్శించి నగదును రామస్వామికి అందజేశారు. కార్యక్రమంలో బీసం రాఘవులు, ముక్త శ్రీశైలం, చికెన్ సలాం, రజినీకాంత్, సత్యనారాయణ, చికెన్ వాహేద్ తదితరులు ఉన్నారు.

శిలాఫలకం ధ్వంసం

జడ్చర్ల: మండలంలోని తంగెళ్లపల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి వేసిన శిలాఫలకాన్ని సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన శిలాఫకాన్ని ధ్వంసం చేయడం తగదని బీఆర్‌ఎస్ మండల నాయకుడు ప్రణీల్‌చందర్ తెలిపారు.

రామలింగేశ్వరాలయంలో 'బలగం' నటుడు



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై పురాతన కాలంలో వెలిసిన రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని సోమవారం బలగం చిత్ర నటుడు అరుసం మధుసూదన్ (బలగం మొగిలి), జేపీ ఎన్‌సీఈ అధినేత కేఎస్.రవికుమార్‌తో కలిసి సందర్శించారు. ఆలయంలోని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాభివృద్ధికి కేఎస్.రవికుమార్ రూ.లక్ష చెక్కును ఆలయ చైర్మన్ నరేందర్‌సాగర్‌కు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎద్దుల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, నగేష్, గోవింద్‌రెడ్డి, గిన్నె మధు, వెంకటేష్, బల్లె వినోద్ తదితరులు ఉన్నారు.



హమాలీ సంఘం ఆధ్వర్యంలో..



పద్మావతీకాలనీలో..



మర్లులో..



యువతుల సందడి



బాలానగర్ మండలంలో..



అడ్డాకులలో రంగులు చల్లుకుంటున్న మహిళలు



కోయిల్‌కొండ మండలం పారుపల్లిలో..

ఉత్సాహంగా హోలీ సంబరాలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మండలాల్లో, గ్రామాల్లో హోలీ సంబరాలను సోమవారం చిన్నాపెద్ద తేడా లేకుండా ఘనంగా నిర్వహించారు. రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ, డ్యాన్సులు చేశారు.

➪ చిన్నచింతకుంట మండలంలోని చిన్నవడ్డేమాన్, దమగ్నాపూరం, అప్పంపల్లి, తిర్మలాపూరం, లాల్‌కోట, బండ్రపల్లి గ్రామాలలో యువకులు ఉత్సాహంగా రంగులను చల్లుకున్నారు.

➪ నవాబుపేట మండల కేంద్రంతో పాటు కొల్లూర్, ఇప్పటూర్, యన్మన్‌గండ్ల, లింగంపల్లి, కొండాపూర్ గ్రామాలలో హోలి వేడుకల నిర్వహించారు.

➪ మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా, సుభాష్‌నగర్, క్రిష్టియన్‌కాలనీ, కొత్తగంజి, రాంమందిర్ చౌరస్తా, రాజేంద్రనగర్, రైల్వే స్టేషన్ ఏరియాలో సంబరాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు.

➪ మిడ్జిల్ మండల ప్రజలు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో డీజేలు ఏర్పాటు చేసి డ్యాన్స్‌లు చేశారు.

➪ భూత్పూర్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం సంబరాలు ఘనంగా నిర్వహించారు.

➪ మహబూబ్‌నగర్ పట్టణంలో 21 వార్డు పరిధిలోని టీకేరెడ్డికాలనీలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ స్థానికులతో కలిసి ఈ సంబరాల్లో పాలుపంచుకొన్నారు. ఇక భగీరథ కాలనీ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులు రంగులు చల్లుకొన్నారు.

➪ మహబూబ్‌నగర్ మండలంలోని కోడూర్, ధర్మాపూర్, కోటకదిర, రామచంద్రాపూర్, ఓబ్లాయిపల్లి, అప్పాయిపల్లి, వెంకటాపూర్, మాచన్‌పల్లి తండా, మనికొండ, గాజులపేట, ఇప్పలపల్లి, మాచన్‌పల్లి, జమిస్తాపూర్ తదితర గ్రామాలలో యువకులు హోలీ సంబరాలను నిర్వహించారు.

➪ కోయిల్‌కొండ మండలంలోని గ్రామాల్లో హోలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు రాత్రి కాముని దహన కార్యక్రమం చేపట్టారు.

➪ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో హోలీ పండగను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. కందూర్‌లో మంగళవారం హోలీ నిర్వహిస్తారు.

➪ రాజాపూర్ మండలంతో పాటు గ్రామాల్లోని యువకులు, చిన్నారులు రంగులను చల్లుకుని సంబరాలు చేపట్టారు.

➪ దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో యువకులు, చిన్నారులు ఆనందోత్సహాల మధ్య పలు వీధులలో బాలబాలికలు రంగులను చల్లుకుంటు కేరింతలు కొట్టారు. కొందరు బాజాలతో దరువేస్తు నృత్యాలు చేశారు. కొకుంట్ల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో హోలీ పండుగ నిర్వహించారు.

➪ జడ్చర్లలో యువకులు, చిన్నారులు, మహిళలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రంగులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేస్తు వేడుకల్లో పాల్గొన్నారు. బాబిస్ట్రీట్, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం, పద్మావతి కాలనితోపాటు పలు కాలనీలు, ముఖ్య కూడళ్లలో ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకలు చేశారు.

➪ గండేడ్ మండలంలో ఆదివారం రాత్రి కాముడి దహన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి అందరి ఇళ్లకు తిరిగి జొన్నలు, కందులు తదితరవి సేకరించి కాముడి దహనం అనంతరం వండి పంచారు. ఉదయం యువకులు, మహిళలు, హోలీ నిర్వహించారు.

➪ బాలానగర్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో వేడుకలను యువకులు, ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.



జిల్లా కేంద్రంలో హోలీ వేడుకల్లో యువతులు, మహిళలు



జిల్లాకేంద్రంలోని 9 వార్డులో రంగుల్లో చిన్నారులు..



సుభాష్‌నగర్‌లో చిన్నారుల కోలాహలం



గండేడ్‌లో..



జిల్లాకేంద్రంలోని ప్రేమ్‌నగర్‌లో..



భగీరథకాలనీలో..



నవాబుపేటలో..



జడ్చర్ల కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద..



తిర్మలాపూర్‌లో..



జడ్చర్ల పద్మావతికాలనిలో వేడుకల్లో మహిళలు, చిన్నారులు



కొకుంట్ల మండల కేంద్రంలో..



మహబూబ్‌నగర్ పట్టణంలో..



రాంమందిర్ చౌరస్తా వద్ద..



పాలకొండలోని శ్రీదత్తకాలనీలో..

వైభవంగా ఉత్సవాలు ప్రారంభం

నవాబుపేట: ఆది బసవేశ్వర స్వామి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని గురుకుంట, పల్లెగడ్డలో వెలసిన స్వయంభూ ఆది బసవేశ్వర ఉత్సవాలు సోమవారం ప్రభోత్సవం, రథోత్సవాలతో ప్రారంభమయ్యాయి. గురుకుంట, పల్లెగడ్డ, కామారం, పోమాల్, దరిపల్లితో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం దేవాలయంలో శకటోత్సవం నిర్వహించనున్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



బాలానగర్: మండలంలోని పెద్దరేవల్లి తిరుమల నాథ స్వామి దేవాలయం వద్ద ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం చైర్మన్ సాదు వెంకట్ రెడ్డి దంపతులు భూమి పూజ చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



మహమ్మదాబాద్‌లో మహాపడిని వెలిగిస్తున్న భక్తులు

మహమ్మదాబాద్: హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప కొండ కాంతి మల శిఖరంపై పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గణపతి, కుమారస్వామి పూజల అనంతరం అభిషేకం మహాపడిని వెలిగించారు. కొండపై అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. భక్తులు సమర్పించిన కానుకలతో స్వామివారికి కనకాభిషేకం చేశారు. అనంతరం పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి, మౌనేష్, శ్రీనివాస్, రాజు, అనంతయ్యగుప్త, గోపాల్, బాల్‌రాజ్, లక్ష్మీకాంతరెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



బాలనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

బాలానగర్: అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా మండలంలోని అయ్యప్ప ఆలయంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ హృదయంతో దేవుడిని సేవించాలి



పరిశుద్ధుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు

స్టేషన్ మహబూబ్‌నగర్: దేవుని మాటలను ధ్యానిస్తూ, సంపూర్ణ హృదయంతో ఆయనను సేవించే వారిగా ఉండాలని పాస్టర్లు సంతోష్‌బాబు, డేవిడ్ దామోదర్, జాకబ్, డేవిడ్, సీలం శెట్టి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో పరిశుద్ధుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ప్రసంగిస్తూ దేవునిపై మన భారాన్ని మోపి రాణించినట్లయితే మనం ఎదుర్కొనే ప్రతి సమస్యలన్నింటిని సులువుగా తొలగిపోతాయన్నారు. మనం సంతోషంగా ఉండాలంటే దేవుని అనుగ్రహించిన జీవ వాక్యాన్ని సంపూర్ణ హృదయంతో స్వీకరించాలన్నారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి తన రక్తాన్ని చిందించి పాప విమోచనను అనుగ్రహించాడన్నారు. అనంతరం దాసరి సోదరులు దైవ సేవకుల పాదాలను కడిగి వారిని ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు విజయరాజు, పాస్టర్లు రాజు, పరంజ్యోతి, సువార్తరాజు, దాసరి సుందర్, దాసరి శామ్యూల్, డీఆర్‌ఎవీ ప్రసాద్‌తోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వంద మందికిపైగా పాస్టర్లు పాల్గొన్నారు.

మన్యంకొండకు టీటీడీ భజన మండలి సభ్యులు

మరికల్: మన్యంకొండలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి సోమవారం మండలంలోని పల్లెగడ్డ గ్రామ టీటీడీ భజన మండలి సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మప్రచార కర్త శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మన్యంకొండలో జరిగే కల్యాణ వేడుకలకు పాదయాత్ర తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. అక్కడికి వచ్చే భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.



తరలివెళ్తున్న టీటీడీ భజన సభ్యులు